# తీన్మార్

teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 62 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 6 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## ప్రొ. జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువలేనిది :కేసీఆర్

### తన కృతజ్ఞతా భావన వ్యక్తం చేసిన కేసీఆర్



హైదరాబాద్, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట కార్యాచరణ అనే సైద్ధాంతిక నిబద్ధతతో రాష్ట్ర సాధనోద్యమ భావజాల వ్యాప్తి చేసింది ప్రొఫెసర్ జయశంకర్ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో వారితో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని ఉద్యమ సంబంధాన్ని స్మరించుకున్నారు. ఆనాటి ఉద్యమ కాలంలో నెలకొన్న

మిగతా 2 లో

## వీసా పర్మిషన్ పూర్తయ్యాక అమెరికాలో ఉండద్దు

**భారత్ లోని అమెరికా ఎంబసీ కీలక అడ్వైజరీ జారీ**

**పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిక జారీ**



న్యూ ఢిల్లీ, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): వీసా గడువు తీరినా నిబంధనలకు విరుద్ధంగా అమెరికాలో ఉంటున్నవారికి భారత్ లోని అమెరికా ఎంబసీ కీలక అడ్వైజరీ జారీ చేసింది. వీసా పర్మిషన్ పూర్తయ్యాక కూడా అమెరికాలో ఉంటే తీవ్ర పరిణామాలను ఎదు-ర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్

మిగతా 2 లో




# రెండేళ్లు బయట ఉంటే స్థానికేతరుడా?

### బయట ప్రాంతాల్లో చదువుకోవడానికి వెళ్తే తప్పేంటి

- రెండేళ్లు బయటికెళ్తే స్థానికత ఎలా కోల్పోతారు?
- స్థానికత కోటా వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ
- తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం

తెలంగాణ స్థానికత కోటా వ్యవహారంపై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నియమ నిబంధనలు రూపొందించాలని, విద్యార్థుల పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పు ఇచ్చింది.





## టాలీవుడ్‌లో అనధికార సమ్మె


**కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది**

**హైదరాబాదులో బతకాలంటే జీతాలు పెరగాలి**

**ఢిల్లీ పర్యటన తర్వాత కార్మికులతో మాట్లాడతా**

**టాలీవుడ్ సమ్మెపై స్పందించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

.. వివరాలు 2లో




## యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ ఆల్ టైమ్ రికార్డు

**ఆగస్టు 2న ఒక్కరోజే 70 కోట్ల లావాదేవీలు**

.. వివరాలు 2లో

## దేశంలో పేపర్ బ్యాలెట్లతో ఎన్నికలు నిర్వహించాలి

**భారత ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు కేటీఆర్ ప్రకటన**

**ఎన్నికల కమిషన్‌లో కేటీర్ బృందం భేటీ**




02



## పదవుల కోసం ఎవరి కాళ్లు మొక్కను

**ఏది మాట్లాడిన మంత్రి పదవి కోసమే అని ప్రచారం**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్**

.. వివరాలు 2లో



## ఈ నెల 8న విచారణకు బండి సంజయ్‌కి నోటీసులు

**ఫోన్ టాప్పింగ్ కేసులో హాజరవుతున్నట్లు బండి ప్రకటన**

.. వివరాలు 2లో

## కేసీఆర్‌ను హింసించడమే సీఎం రేవంత్ లక్ష్యం

**మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు**

**కాళేశ్వరం ప్రాజెక్టుపై పీపీటి ఇచ్చిన హరీష్ రావు**




హైదరాబాద్, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి పీఠమెక్కిన రేవంత్ రెడ్డి కేవలం కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన 'కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు కమిషన్ వక్రీకరణలు, వాస్తవాలు' అనే అంశంపై

మిగతా 2 లో

## ఫ్రీ టోల్ పాస్ స్కిం తెలంగాణ వాహనాలకు అర్హత

**తెలంగాణ ఫాక్ట్ చెక్ ఎక్స్ లో ట్వీట్**

**అన్ని ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్‌లకు కూడా వర్తింపు**




తెలంగాణ బ్యూరో, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల కోసం కేంద్రం త్వరలో ప్రారంభించనున్న ఫ్రీ టోల్ పాస్ స్కింకి తెలంగాణ ప్రైవేట్ వాహనదారులు అర్హులు కాదు అంటూ ఓ వార్త హల్చల్ చేస్తుంది. అయితే దీనికి సంబంధించి తెలంగాణ

మిగతా 2 లో



## కేంద్రం వెంటనే తగినంత యూరియా సరఫరా చేయాలి

**రాష్ట్ర మంత్రి తుమ్మల కేంద్రానికి లేఖ ద్వారా విజ్ఞప్తి**

హైదరాబాద్, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, కేంద్రం వెంటనే రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం కేంద్ర మంత్రి జెపి నడ్డా లేఖకు జవాబిస్తూ ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను ఎక్కువగా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన

మిగతా 2 లో

## దేశరాజధానిలో హీటెక్కుతున్న బీసి రిజర్వేషన్ల అంశం

**ధర్నాకు దిగుతున్న తెలంగాణ ప్రభుత్వం**

**ధర్నాను లీడ్ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**


న్యూ ఢిల్లీ, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): దేశరాజధానిలో బీసి రిజర్వేషన్ల అంశం హీటెక్కుతోంది. ఏకంగా బీసీల రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ధర్నాకు దిగుతోంది. జంతర్ మంతర్ లో జరిగే ధర్నాను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## సైబర్ మోసాల పట్ల హెచ్‌డీఎఫ్‌సీ హెచ్చరిక

**ఏపీకే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**కస్టమర్ లకు హెచ్‌డీఎఫ్‌సీ పలు సూచనలు**




## ఉపాధి హామీ నిధులు పెంచాలి

05

**నిధుల కోతలతో గ్రామీణాభివృద్ధికి ఆటంకం**

**కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రితో మంత్రి సీతక్క భేటీ**



# రెండేళ్లు బయట ఉంటే స్థానికేతరుడా?

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్ ): తెలంగాణ స్థానికత కోటా వ్యవహారంపై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నియమ నిబంధనలు రూపొందించాలని, విద్యార్థుల పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పు ఇచ్చింది. పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పు వెలువరించింది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతాల్లో చదువుకోవడానికి వెళ్తే తప్పేంటని విచారణలో సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటికెళ్తే స్తానికత ఎలా కోల్పోతారు? అని సీజేఐ ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులు స్థానిక కోటా కిందకు రారని, నాలుగు ఏళ్లు చదువు లేదా నివాసం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానికత ఖరారు చేసిందని ప్రభుత్వ తరఫు న్యాయవాది వివరించారు. స్థానికత నిబంధనల కారణంగా



విద్యార్థులకు హక్కులకు అన్యాయం జరగకూడదని సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక, స్థానికతపై రెండున్నర గంటల పాటు జరిగిన విచారణ అనంతరం సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది.

## ఈ నెల 8న విచారణకు బండి సంజయ్‌కి నోటీసులు

హైదరాబాద్, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ మ-మ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని సిట్ అధికారులు విచారిస్తూనే ఉన్నారు. దర్యాప్తులో భాగంగా గతంలో తమ ఫోన్లు ట్యాపింగ్‌కు గురైనట్లు ఆరోపించి ఫిర్యాదు చేసిన నేతలకు కూడా సిట్ అధికారులు నోటీసులు ఇచ్చి వారిచ్చే స్టేట్‌మెంట్లను రికార్డు చేస్తున్నారు. ఇప్పటి పార్టీలకు అతీతంగా పదుల సంఖ్యలో నేతలు సిట్ అధికారులకు తమ వాంగ్మూలం ఇచ్చారు. మొదట జూలై 17న సిట్ నుంచి నోటీసుల అందుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ జూలై 24న విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే, ముందే ఫిక్స్ అధికారిక కార్యక్రమాల వల్ల విచారణకు హాజరుకావడం లేదని విచారణ అధికారులకు సమాచారం అందజేశారు. దీంతో మంగళవారం మరోసారి సిట్ ఈ నెల 8న విచారణకు హాజరు కావాలంటూ బండి సంజయ్‌కి నోటీసులు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే సిట్ నోటీసులు అందుకున్న బండి సంజయ్ విచారణకు హాజరవుతానని ప్రకటించారు. ఆయన వ్యక్తిగత సిబ్బంది కూడా అదే రోజు విచారణకు అటెండ్ కాబోతున్నారు. అదేవిధంగా బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ అంశంపై పోలీసు ఉన్నతాధికారులకు ఓ లేఖను రాశారు అదేవిధంగా కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో బీజేపీ లీగల్ సెల్ పిటిషన్ దాఖలు చేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ పాత్రపై ఇంటెలిజెన్స్ బ్యూరో వర్గాలు ఆధారాలు సేకరిస్తున్నాయి. కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని సిట్ ఎదుట రాధాకిషన్ అంగీకరిండం, డీజీపీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లుగా ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ ఇవ్వడంతో బీఆర్ఎస్ అగ్ర నేతలకు ఉచ్చు బిగుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై జాతీయ స్థాయిలో చర్చకు బీజేపీ అధిష్టానం సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది.

## దేశరాజధానిలో హీటెక్కుతున్న బీసి రిజర్వేషన్ల అంశం

మొదటి పేజీ తరువాయి

లీడ్ చేయనున్నారు. మరోపక్క ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన ధర్నాలో పాల్గొననున్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ ఇప్పటికే అసెంబ్లీలో బిల్లు చేశారు. రాష్ట్రంలోని బీసీలకు రాజకీయంగా, విద్య ఉపాధిలో 42 శాతం రిజర్వేషన్ల కోసం వీటిని రూపొందించింది. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్స్ ను గవర్నర్ ద్వారా రాష్ట్రపతి కి పంపించారు. వాస్తవానికి గవర్నర్ కు బిల్లు పంపి 3 నెలలు దాటింది. అయితే, తెలంగాణ ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించలేదు పోనీ తిప్పి కూడా పంపలేదు. దాంతో కావాలని కేంద్రం బీసి రిజర్వేషన్ల బిల్లును ఆపుతుందని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తుంది. అయితే, దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేసిన రాహుల్ గాంధీ బడుగుబలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే ఎవరెంత మంది ఉంటే వాళ్లకు అంత రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. అయితే, కేంద్రంలో కాంగ్రెస్, ఇండియా కూటమిలు అధికారంలోకి రాలేదు. కానీ, తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల కోసం కార్యాచరణను అమలు చేసి ఫైనల్ గా బిల్లును తీసుకొచ్చింది. తెలంగాణలో మొట్టమొదట కుల గణన చేశారు. ఇక, బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికే కాంగ్రెస్ ఎంపీలకు ఢీల్లిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్ లో ఉన్న బిల్లు కోసం అందరూ పోరాటం చెయ్యాలని కోరారు. అదే రోజు జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. కాగా, మొత్తానికి ఈరోజు ఉదయం జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగుతోంది తెలంగాణ ప్రభుత్వం.

## ప్రొ. జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువలేనిది :కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా ప్రజలను ఉద్యమం దిశగా చైతన్యం చేసే దిశగా, రాష్ట్ర సాధనకోసం అనుసరించాల్సిన వ్యూహాలను ఎత్తుగడలను అమలు చేసే దిశగా, తాను ప్రారంభించిన మలి దశ ఉద్యమ పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువలేనిది కేసీఆర్ అన్నారు. తాను చేపట్టిన ఉద్యమ కార్యాచరణకు అనుగుణమైన దిశగా వారిచ్చిన సలహాలు సూచనలు, ఉద్యమ రథ సారథిగా తనకు కొండంత ధైర్యాన్ని అందించినవని కేసీఆర్ తన కృతజ్ఞతా భావన వ్యక్తం చేశారు. ఉద్యమ కార్యాచరణలో తన వెంట నిలిచి, భుజం తట్టి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ కన్న కలలను నిజం చేసే దిశగా తన కృషి కొనసాగిందన్నారు. రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, పదేండ్ల ప్రగతి పాలనను తన ఆశయాలకు అనుగుణంగా సాగించి, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపినామని కేసీఆర్ తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నిజం చేస్తూ, వారి స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే వారికి మన మందించే ఘన నివాళి అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## కేసీఆర్‌ను హింసించడమే సీఎం రేవంత్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ పాలనను గాలికొదిలి ఢిల్లీ యాత్రలు చేస్తున్నాడని మండిపడ్డారు. వాస్తవాలు లేకుండా వండి వార్చిన రిపోర్టే కాళేశ్వరం రిపోర్ట్ అని కామెంట్ చేశారు. ప్రభుత్వం నుంచి ఏ పనులు చేపట్టినా బిల్లు పాస్ కావాలంటే మంత్రులకు 10 నుంచి 12 శాతం కమీషన్లు ముట్టజెప్పాల్సిన దుస్థితి వచ్చిందని అన్నారు. జస్టిస్ చంద్రఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్టు పూర్తి ఏకపక్షంగా ఉందని అన్నారు. అదొక బేస్‌లెస్ రిపోర్టు అని హరీశ్ రావు ఫైర్ అయ్యారు.



**అది మా నిర్ణయం కాదు**

దేశంలో చాలా ప్రభుత్వాలు కమిషన్లు వేశాయని అవి న్యాయస్థానాల ముందు నిలబడలేదని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఏవో ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రేవంత్ రెడ్డి కమిషన్ల నివేదికల పేరుతో మీడియాకు లీకులు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. అంతిమంగా కేసీఆర్‌ను హింసించాలన్నదే రేవంత్ రెడ్డి అజెండా అని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో తమ్మిడిహట్టి దగ్గర అప్పటి కాంగ్రెస్ సర్కార్ తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని అన్నారు. అక్కడ నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర సర్కార్‌తో అభ్యంతరాలు, జీవ సంపదకు విఘాతం పేరుతో అక్కడ ప్రాజెక్టును నిర్మించేందుకు సాధ్యపడలేదని తెలిపారు. ప్రాజెక్టును తమ్మడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చడం తమ నిర్ణయం కాదన్నారు. సీడబ్ల్యూసీ ఇచ్చిన రిపోర్టు ప్రకారమే ముందుకు వెళ్లామని తెలిపారు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే కేసీఆర్ రాష్ట్రంలో కరెంట్ కోత లేకుండా చేశారని పేర్కొన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కొత్తగా ఒక్క ఎకరానికైనా ఇదే రేవంత్ సర్కార్ నీరిచ్చిందా అని హరీశ్ రావు ప్రశ్నించారు.

**ఆ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు**

ఢిల్లీకి కమీషన్ల మూటలు తీసుకెళ్లడమే సీఎం రేవంత్ రెడ్డికి తెలిసిన విద్య అని తెలంగాణ రాష్ట్రానికి ఆయన చేసింది శూన్యమని హరీశ్ రావు అన్నారు. గతంలో కాటన్ బ్యారేజీ కట్టినా ఇదే కాంగ్రెస్ పార్టీ కమిషన్ వేసి వేధించిందని గుర్తు చేశారు. అయినా కాటన్ దొర గోదావరి ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నారని తెలిపారు. తెలంగాణలో కూడా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌ను నిర్మించిన కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. కాళేశ్వరం తెలంగాణ జీవధార అనే విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసని కావాలనే డ్రామాలు ఆడుతున్నారని హరీశ్ రావు ఫైర్ అయ్యారు.

**ఉత్తమ్ సత్యహరిశ్చంద్రుడి లెక్క మాట్లాడుతుండు**

ఇక కాళేశ్వరం కూలిందని కామెంట్ చేసిన ఇదే రేవంత్ రెడ్డి గంధమల్లకు వెళ్లి కొబ్బరికాయ ఎలా కొట్టారో చెప్పాలని హరీశ్ రావు ప్రశ్నించారు. మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకొస్తానని సీఎం గప్పాలు కొట్టాడనే విషయాన్ని గుర్తు చేశారు. వందేళ్ల ఫ్యూచర్‌ను దృష్టి పెట్టుకుని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని పేర్కొన్నారు. నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్‌రెడ్డి సత్యహరిశ్చంద్రుడికి తమ్ముడి లెక్క మాట్లాడుతున్నాడని కామెంట్ చేశారు. ప్రాణహిత-చేవెళ్లలో పెట్టిన ఖర్చు రూ.3,700 కోట్లు మాత్రమేనని తాము రూ.11 వేల కోట్లు ఖర్చు చేశామని ఉత్తమ్ చెబుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరు మీద రూ.2 వేల కోట్లు కాంగ్రెస్ సర్కార్ అప్పనంగా నొక్కేసిందని హరీశ్ రావు ఆరోపించారు.

## కేంద్రం వెంటనే తగినంత యూరియా సరఫరా చేయాలి

మొదటి పేజీ తరువాయి



ప్రభావం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా చేసినట్లు తెలిపారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు.

ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు. కేంద్రం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్ మెంట్ వివరాలు ఇంకా రాలేదన్నారు. అంతేకాకుండా దేశీయ సంస్థలైన పీపీఎల్‌నుండి 11 వేల మెట్రిక్ టన్నులు, ఎంసీఎఫ్ ఎల్‌నుండి 7 వేల మెట్రిక్ టన్నులు ఆగస్టులో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, వారు సరఫరా చేయలేమని తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఉందని, ఈ విషయంలో కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలని రసాయనాలు, ఎరువులు శాఖ మంత్రి జెపి నడ్డాను లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పిన పీపీఎల్, ఎంసీఎఫ్ ఎల్‌తో ఏర్పడిన 18 వేల మెట్రిక్ టన్నుల కొరతను ఆర్ఎఫ్‌సీఎల్‌ద్వారా భర్తీ చేయాలన్నారు. ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని, దీంతో పాటు ఏప్రిల్ నుండి జూలై మధ్య ఏర్పడిన 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను కూడా ఆగస్టు నెలలో మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు అవుతున్న పంటలకు యూరియా లభ్యత నిరవధికంగా ఉండేలా చూసేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## వీసా పర్మిషన్ పూర్తయ్యాక అమెరికాలో ఉండద్దు

మొదటి పేజీ తరువాయి

ఇచ్చింది. వెకేషన్, విద్యార్థి, వర్క్ పర్మిట్ సహ పలు రకాల వీసాలపై అమెరికాలో ఉంటోన్న ఇండియన్స్ ను ఉద్దేశించి అమెరికా ఎంబసీ ఈ హెచ్చరిక జారీ చేసింది. యూఎస్ వీసా గడువు నిబంధనలను గౌరవించాలని, కాదని ఉల్లంఘిస్తే వీసా రద్దుతో పాటు బహిష్కరణకు గురికావొచ్చని తెలిపింది. అలాగే ఫ్యూచర్లో వీసా రాకుండా అనర్హత వేటు కూడా పడొచ్చని పేర్కొంది. కాగా అమెరికాలో ట్రంప్ మరోసారి అధికారంలోకి వచ్చింది మొదలు వలసలపై ఉక్కుపాదం మోపుతున్నారు. అలాగే వీసా నిబంధనల్లోనూ మార్పులు చేశారు. బిజినెస్, టూరిస్ట్ వీసా కోసం అప్లై చేసుకునేవారు షూరిటీ కింద 15 వేల డాలర్లు బాండ్ కు చెల్లించాలని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రతిపాదించింది. అంటే మన కరెన్సీలో సుమారు రూ.13 లక్షలు. గడువు పూర్తయ్యాక ఆ మొత్తాన్నీ రీఫండ్ చేస్తారు. వీసా గడువు తీరాక అక్కడే ఉంటే ఎలాంటి రీఫండ్ రాదు.

## దేశంలో పేపర్ బ్యాలెట్లతో ఎన్నికలు నిర్వహించాలి

న్యూ ఢిల్లీ, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): ఈవీఎంలపై అనుమానాలు వస్తున్న నేపథ్యంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో పేపర్ బ్యాలెట్లతో ఎన్నికలు నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఢిల్లీలోని కమిషన్ ప్రధాన కార్యాలయంలో భేటీ అయింది. సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అమెరికా, యూకే, జర్మనీ, ఇటలీ లాంటి చాలా దేశాలు కొంత కాలం వరకు ఈవీఎంలను ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పటికీ ప్రజల్లో విశ్వాసం లేకపోవడంతో ఓటింగ్ మిషన్‌ను వద్దనుకున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే ఈ దేశాలన్ని తిరిగి పేపర్ బ్యాలెట్ పద్ధతికి వెళ్ళాయని వివరించారు. ఈ ఈవీఎంలపై దేశ ప్రజల్లో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని, ప్రజల్లో వాటిపై విశ్వసనీయత కోల్పోయారని తెలిపారు. అందుకే త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కమిషన్‌కు విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

అలాగే కారు గుర్తును పోలిన 8 గుర్తుల వల్ల మాకు చాలా ఎన్నికల్లో నష్టం జరిగిందని, వాటిని వెంటనే తొలగించాలని ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు తెలిపారు. ఇక ఎన్నికల సమయంలో పార్టీలు అడ్డగోలుగా హామీలు ఇస్తున్నాయని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని విమర్శించారు. ఇష్టానుసారంగా ఒక వేలం పాట మాదిరి నోటికి వచ్చిన వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసి గెలిచిందని ఆరోపించారు. ఈ విషయాలన్నీ కూడా ఈసీకి వివరించినట్లు చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోకి రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండకపోతే తప్పకుండా ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత ఈసీ మీద ఉందన్నారు. అలా ఏ పార్టీ అయినా అధికారంలోకి వచ్చాక మోసం చేస్తే వాటి సభ్యత్వాన్ని రద్దు చేసే విధంగా, ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హులుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని రిక్వెస్ట్ చేశామని పేర్కొన్నారు.

## టాలీవుడ్‌లో అనధికార సమ్మె

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 05 (5తీన్మార్ న్యూస్): టాలీవుడ్ లో ప్రస్తుతం అనధికార సమ్మె నడుస్తుంది. ఏకంగా వేతనాలు 30 శాతం పెంచేదాకా సినీ కార్మికులు ఎవరూ షూటింగ్స్ కి వెళ్ళొద్దని ఫిలిం ఫెడరేషన్ చెప్పడంతో షూటింగ్స్ నిలిచిపోయాయి. దీంతో ఫిలిం ఛాంబర్, నిర్మాతలు ఈ సమస్య పరిష్కారానికి ట్రై చేస్తున్నారు. పలువురు నిర్మాతలు నేడు చిరంజీవిని కలిసి ఈ సమస్య గురించి కూడా మాట్లాడారు. తాజాగా తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ టాలీవుడ్ సమ్మెపై స్పందించారు. కోమటిరెడ్డి ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాదులో బతకాలంటే జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన తర్వాత నేను కార్మికులతో మాట్లాడతాను. కార్మికుల అంశాలు తెలుసుకొని పరిశీలించాలని దిల్ రాజుకు సూచించాను. ఆయన దీనిపై చర్చిస్తున్నారు. పాన్ ఇండియా సినిమాలు తీస్తున్నారు. టికెట్ల ధరలు పెంచేందుకు మేము అనుమతులు ఇస్తున్నాం. కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై చర్చించి నిర్ణయం తీసుకోవాలి అని అన్నారు.

## యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ ఆల్ టైమ్ రికార్డు

### ఆగస్టు 2న ఒక్కరోజే 70 కోట్ల లావాదేవీలు

న్యూ ఢిల్లీ, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ ఆల్ టైమ్ రికార్డు సాధించింది. ఆగస్టు 2న ఒక్కరోజే ఏకంగా 70 కోట్ల లావాదేవీలు జరిపి సరికొత్త మైలురాయిని అధిగమించింది. ఇది భారత్ లో యూపీఐ వినియోగానికి ఉన్న ప్రాముఖ్యతను చూపడంతో పాటు రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది. కొన్ని నెలలుగా దేశంలో యూపీఐ వినియోగం శరవేగంగా పెరుగుతుండగా జూన్ లో రోజుకు సుమారుగా 62.8 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. జులై నెలమొత్తంలో 1947 కోట్ల లావాదేవీలు జరగ్గా వాటి విలువ రూ.25.1 లక్షల కోట్లుగా నమోదయింది. మున్ముందు రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు యూపీఐ నిర్వహక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది.

## ఫ్రీ టోల్ పాస్ స్కిం తెలంగాణ వాహనాలకు అర్హత

మొదటి పేజీ తరువాయి

ఫాక్ట్ చెక్ ఎక్స్ లో ఓ ట్వీట్ చేసింది. అందులో దీనికి సంబంధించి వివరణ ఇచ్చింది. తెలంగాణలో రిజిస్టరైన వాహనాల డేటాను ఇప్పటికే సెంట్రల్ వాహన్ డేటాబేస్‌కు పంపామని, తెలంగాణలో రిజిస్టరైన వాహనాల సమాచారం మా వద్ద ఉందని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) కూడా స్పష్టం చేసిందని చెప్పింది. తెలంగాణలో రిజిస్టరైన వాహనాల సమాచారం మాకు అందుబాటులో ఉందని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) కూడా తెలపగ, ఫాస్ట్‌ట్యాగ్ అన్యువల్ టోల్ పాస్ తెలంగాణలోని అన్ని ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్‌లకు కూడా వర్తిస్తుంది. ప్రస్తుతం మీడియాలో వచ్చిన కథనాలు అవాస్తవం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ కార్ల యజమానులు అన్యువల్ టోల్ పాస్ స్కీమ్ పొందలేరు అనేది పూర్తిగా తప్పు సమాచారం అని చెప్పింది.

## పదవుల కోసం ఎవరి కాళ్లు మొక్కను

హైదరాబాద్, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. తాను ఏది మాట్లాడిన మంత్రి పదవి కోసమే అని ప్రచారం చేస్తున్నారన్నారు. తనకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారని పదవుల కోసం నేను ఎవరి కాళ్లు మొక్కనన్నారు. ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తా అవసరమైతే మళ్లీ త్యాగం చేసి ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకొస్తా అన్నారు. గతంలో నేను రాజీనామా చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ప్రజల వద్దకు వచ్చిందని అవసరమైతే మళ్లీ అంత దూరం వెళ్తానన్నారు. త్యాగమైనా, పోరాటమైనా మునుగోడు ప్రజల కోసమేన్నారు. ఎల్బీనగర్‌లో పోటీ చేస్తే నాకు మంత్రి పదవి ఇస్తా అన్నారు. నాకు వద్దు మునుగోడు ప్రజలే కావాలని ఇక్కడికి వచ్చాను. నాకు మంత్రి పదవి కావాలా? మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని చెప్పాను. పదవుల వెనకాల పాకులాడాల్సిన అవసరం నాకు లేదు. నాలాంటోడికి పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుంది. మీరు పదవి ఇస్తా అని హామీ ఇచ్చారు. ఇస్తారా? లేదా? అనేది మీ ఇష్టం. నేను మాత్రం పదవుల కోసం ఎవడి ఇంటికి పోయి కాలు మొక్కి మనసు చంపుకొని దిగజారడం మాత్రం జరగదు. నా వెంట ప్రజలు ఉన్నారు. కావాల్సింది ప్రజలే అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందచేత

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



హనుమకొండ, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో గ్రేటర్ వరంగల్ 16 డివిజన్ ధర్మారంకి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కాపీలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ప్రలోభాలకు, పైరవీలకి తావు ఉండదు అని అన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది, గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు. భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# భూభారతి దరఖాస్తులు విచారణ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): భూభారతి దరఖాస్తులు విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి భూభారతి దరఖాస్తుల పరిశలశీలనపై తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పరిశీలించిన భూ భారతి దరఖాస్తులను భూ భారతి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అప్లోడ్ చేసిన దరఖాస్తుల వివరాల నివేదిక అందజేయాలని ఆదేశించారు. పరిశీలించిన దరఖాస్తుల వివరాలను భూ భారతి పోర్టల్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందనీ కాబట్టి ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి సోమవారం భూ భారతి దరఖాస్తు లపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తులును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం ప్రకారం నిర్దేశిత సమయానికి పూర్తి చేయని తహసీల్దార్లు పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

## ధర్నా చేస్తున్న టీచర్లకు మద్దతు తెలిపిన బడే నాగజ్యోతి




ములుగు, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): సీపీఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను పునర్దించాలని ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని పాఠశాల ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కై ధర్నా చేస్తుండగా వారి మద్దతుగా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడే నాగ జ్యోతి మాట్లాడుతూ జీవో నెంబర్ 25 ను సవరించాలని, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలని, సబ్జెక్టు వర్క్ లోడు అనుగుణంగా టీచర్ పోస్టులకు కేటాయించాలని ఆమె కోరారు, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ను తక్షణమే విడుదల చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానాలకు బదిలీ చేయాలని, అర్హత లేని ఆరోపణలున్న డిఈఓ లను తొలగించాలని, దీర్ఘకాలంగా ఒకే జిల్లాలో ఉన్న వారిని కూడా బదులు చేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులను పట్టించుకునే పాపాన పోలేదని ఆమె పేర్కొన్నారు, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలకైన కనీసం అమలు చేయాలని కోరిన కూడా పట్టించుకోవడం ఉపాధ్యాయులు ఆవేదన పొందుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, పోరిక గోవింద్ నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, పోరిక విజయ్ రామ్ నాయక్, చెన్న విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హై స్కూల్స్ లలో డైట్ పర్చేస్ కమిటీ చర్యలపై వీసీ






మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): మంగళవారం హైదరాబాదు నుండి రాష్ట్రంలోని అన్ని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హై స్కూల్స్ లలో డైట్ పర్చేస్ కమిటీ సమావేశం తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అలుగు వర్షిని రాష్ట్ర సెక్రెటరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్. అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా నుండి (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సాంఘిక సంక్షేమ మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, నరసింహస్వామి, శ్రీనివాస్, దేశీ రామ్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ఇన్చార్జి వెల్ఫేర్ అధికారిని శిరీష, ఈడబ్ల్యూఐసి అరుణ్ కుమార్, సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్చేస్ కమిటీ ద్వారా కొనుగోలు చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు.

# విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని సహించబోం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్):లి మంగళవారం మొగుళ్లపల్లి మండలం కోర్కెశాలలోని కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం పురుగుపడిన అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన నలుగురు వంటమనుషులు ఉమాదేవి, రజిత, సరిత, లక్ష్మిలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కొత్తగా నియమితులైన వంటవాళ్లతో ముఖాముఖి మాట్లాడి మంచిగా వంట చేయాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యతకు కట్టుబడాలని, పాడైన బియ్యం, సరుకులు వినియోగించొద్దని స్పష్టం చేశారు. జిల్లాలోని 62 సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు వారి సమస్యలను తెలియచేయడానికి వీలుగా ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుల బాక్స్ కు తాళం వేయాలని విద్యార్థులు తమ సమస్యలను ఆ పెట్టెల్లో స్వేచ్ఛగా వ్రాసి వేయాలని, ప్రతి వారం వాటిని తెరచి సమస్యలు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే విద్యా శాఖ కార్యాలయంలో 9949194492, 9000996933, 9441924901 కంట్రోల్ రూము నంబర్లు ఏర్పాటు చేయాలని ఈ నంబర్లకు నేరుగా కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. అందిన సమాచారం గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అల్పాహారంలో పురుగుపడిన ఘటనపై ఎస్ ఓ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఈఓకు సూచించారు. 8, 9, 10వ తరగతులను పరిశీలించి విద్యార్థులతో ఆహార నాణ్యత అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాఠాలు చదివించి వారి ప్రతిభను అభినందించారు. ఇంకా మెరుగయ్యేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థిని పూజశ్రీ భవిష్యత్తులో తాను ఐపీఎస్ అధికారిని కావాలన్న ఆకాంక్షను వెల్లడించగా, కలెక్టర్ అభినందిస్తూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలని, అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని ప్రోత్సహించారు. అంతకు ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో విడివిడిగా సమావేశం నిర్వహించి మీ పిల్లలు బాగా చదుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక అధికారులు ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేశామని, ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మెరుగయ్యే వరకు ఆరోగ్య శిబిరం కొనసాగాలని అన్నారు. ఆరోగ్య శిబిరంలో అత్యవసర మందులు పరిశీలించారు. ఇంటికి వెళ్లిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఇంఛార్జి వైద్యాధికారి డా శ్రీదేవి, తహసీల్దార్ సునీతా, ఎంపిడిఓ సురేందర్ తదితరులు. పాల్గొన్నారు.

# ఓర్వలేకనే కాళేశ్వరంపై కుట్రలు



## బడే నాగ జ్యోతి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి

## పవర్ ప్రజెంటేషన్ ని పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించిన బడే నాగజ్యోతి

ములుగు, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ హయాంలో నిర్మించారనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు ఓర్వ లేని కుట్రలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి మరియు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆరోపించారు. మంగళవారం ములుగు జిల్లా కార్యాలయంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పవర్ ప్రజెంటేషన్ ద్వారా ప్రసారాన్ని వీక్షించడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న కాంగ్రెస్ నాయకులు యొక్క దృష ప్రచారాలను తిప్పుకొట్టాలని కోరుతూ హైదరాబాదులోని తెలంగాణ భవన్ నుండి మాజీ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు గారు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ఒక గుండెకాయ ఆమె పేర్కొన్నారు. అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టును కమిషన్లు పేరుతో, కమిటీ నివేదికల పేరిట కెసిఆర్ పై కుట్రలు దిగుతున్నారని ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాళేశ్వరం కూలిందని అంటాడు. కాళేశ్వరం నీళ్లే గందమల్ల ప్రాజెక్టుకు ఎట్లా పోతున్నాయో సమాధానం చెప్పాలిసిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా మల్లన్న సాగర్ నుండి నీళ్లు మూసీలోకి నీళ్లు పోయడానికి రూ.6000 కోట్లకు టెండర్లు ఎలా ఫైనల్ చెప్పాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

మల్లన్నసాగర్ ప్రాజెక్టు కూడా కాళేశ్వరంలోని అంతర్ భాగమే. కాళేశ్వరం కూలిందని అబద్దపు మాటలు చెప్పి.. గందమల్లకు పోయి కొబ్బరికాయలు కొట్టి, మల్లన్నసాగర్కు టెండర్లు ఎలా ఖరారు చేస్తారని ఆమె నిలదీశారు. కెసిఆర్ గారి దురదృష్టంతో చేపట్టిన చర్యలు లో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు నీరు అందించిన ఘనత కేసీఆర్ అని కొనిఆడారు. కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు తరాల కోసమే అని అభివర్ణించారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దృతప్రచారాలను గ్రామ గ్రామాన తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం కమిషన్ పేరుతో కాంగ్రెస్ నాయకులు లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కమిషన్ల పేరుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద్ నాయక్, తాటి కృష్ణ, వేములపల్లి బిక్షపతి, ములుగు మండల అధ్యక్షుడు స్థానికొమ్ము రమేష్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, తాడువాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో హెల్త్ చెకప్ చేయించాలి



## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విద్యా సంబంధిత సమీక్ష

హనుమకొండ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విద్యా, సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, టాస్ తదితర పథకాల అమలు, వాటి పురోగతి గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం పట్ల సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు తప్పనిసరిగా హెల్త్ చెకప్ చేయించాలన్నారు. పాఠశాలలకు సంబంధించిన వివిధ అంశాల సమగ్ర సమాచారం ఉండేవిధంగా రికార్డుల నిర్వహణ ఉండాలన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ లో భోజనం ఎలా ఉంటుందని తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ నిర్వహించాలని, కిచెన్ కు ఉపయోగపడే కూరగాయల మొక్కలు పెంచాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు ఎల్పీజీ గ్యాస్ పొయ్యిలను వినియోగించేవిధంగా కనెక్షన్ తీసుకోవాలన్నారు. సులభంగా గ్యాస్ కనెక్షన్ పాఠశాలలకు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల పోస్టర్ను కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ఆవిష్కరింపజేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, ఇతర ఎంఈవోలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# డి కంపెనీ సిబ్బందికి బ్రహ్మ కుమారీస్ వారిచే ఒత్తిడి నిర్వహణపై అవగాహన

## 4వ బెటాలియన్లో కార్యక్రమం





మామునుర్, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): మామునూర్ వరంగల్ జిల్లా నాలుగవ బెటాలియన్ కమాండెంట్ బి. రామ్ ప్రకాష్ ఆదేశాల మేరకు అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా డి కంపెనీ అధికారులు మరియు సిబ్బందికి బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో సిస్టర్ చరిత ఒత్తిడి నిర్వహణ పై అవగాహన కలిపించడం జరిగింది. పోలీసులకు విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడి ఉంటుందని దానిని ఆదిగమించడానికి యోగ, ధ్యానం సాధన చేయాలని తెలియజేసారు. బ్రహ్మ కుమారీస్ ఇంచార్జి సిస్టర్ శ్రీలత మరియు సభ్యులు సిబ్బందికి మరియు అధికారులకు రాఖీ కట్టారు.బ్రహ్మ కుమారీస్ ఇంచార్జి సిస్టర్ శ్రీలతని ఆర్ఐ కార్తీక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఆర్ఐ కార్తీక్, ఆర్ఎస్ఐలు లింగానాయక్, సుమిత్ సింగ్, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

## అదనపు చార్జీలు వసూలు చేస్తే శాఖపరమైన చర్యలు

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .అనిల్ కుమార్



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండే మీసేవ సర్వీసెస్ అందించాలని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.అనిల్ కుమార్ అన్నారు, వినియోగదారుల నుంచి అదనపు రుసుము వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, సర్టిఫికెట్స్ అప్లై చేసేటప్పుడు అప్లోడింగ్ డాక్యుమెంట్స్ అడిగినప్పుడు దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ మాత్రమే అప్లోడ్ చేయాలని మీసేవ నిర్వాహకులకు సూచించడం జరిగింది. తప్పుడు డాక్యుమెంట్లకు అప్లోడ్ చేసినట్లయితే లేదా ఎంప్టీ పిడిఎఫ్ అప్లోడ్ చేసిన లేదా ఏదైనా డాక్యుమెంట్ ని మార్ఫింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ సేవకు వచ్చే దరఖాస్తుదారులతో క్రమశిక్షణతో మాట్లాడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్,సూచించారు. అనాథరైజ్ లొకేషన్స్ లో మీసేవ నిర్వహించినట్లయితే అట్టి మీసే వాళ్లను క్యాన్సిలేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, రఘుపతి, రాకేష్ శర్మ, అశోక్ కుమార్, అన్ని మండలాల మీసేవ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

# వరదల ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలి

## విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్



ములుగు జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏటూర్ నాగారం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐ టి డి ఏ పి. ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి ఓ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్దం చేసుకోవాలన్నారు. జిల్లా ఆధికారులతో వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం

కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్

సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం



వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలతో సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టుటకు అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు కురిసే క్రమంలో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ, వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారు.

ఈ సందర్భంగా పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఐ టి డి ఏ కార్యాలయంలో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, వర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. అంతకముందు కన్నాయి గూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను

రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, పంచాయితి రాజ్, అగ్నిమాపక, ఆర్ డబ్లు ఎస్, అగ్రికల్చర్, సివిల్ సప్లై, విద్యుత్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం తెలంగాణ జీవధార, ప్రాణధార


## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రపూరిత వైఖరి

## జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): కాళేశ్వర కమిషన్‌పై రిపోర్ట్, ముఖ్యమంత్రి, మంత్రుల అసత్య ప్రకటనలపై మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా... బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు లైవ్ టెలీకాస్ట్ చేయగా స్థానిక నేతలు వీక్షించారు. అనంతరం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమమే నీళ్లు నిధులు నియామకాలు ఎజెండాగా సాగింది. 60 ఏండ్ల స్వరాష్ట్ర కలను 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. సాధించిన తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మల్చేందుకు కాళేశ్వరం సహా అనే సాగునీటి భారీ ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ గారు వారి హయాంలో నిర్మించడం జరిగింది. దేశంలోనే అత్యంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తైంది. తెలంగాణ సాగు, తాగు నీరు అవసరాలను తీర్చింది. జలయజ్ఞం పేరిట ధనయజ్ఞంగా సాగునీటి ప్రాజెక్టులను మార్చిన అనుభవం ఉన్న కాంగ్రెస్ కాళేశ్వర ప్రాజెక్ట్‌ను సైతం అవినీతి మరకలు అంటించాలని చూస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రచారం ముమ్మాటికీ అబద్ధపు, అసత్యపు ప్రచారం మాత్రమే కేవలం మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి... ప్రాజెక్ట్ మొత్తాన్ని బద్నాం చేసే కాంగ్రెస్ చేస్తోంది. ఈ కాంగ్రెస్ అసత్య ప్రచారాన్ని తిప్పికొడుతాం, 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేసే ధైర్యం లేక కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. కాంగ్రెస్ రోజుకో కమిషన్, విచారణ, ఎంక్వైరీ పేరుతో ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేసీఆర్ గారిపై బురద చల్లే ప్రయత్నం, కక్షపూరిత రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ తీరును ప్రజాక్షేత్రంలోనే ఎండగడుతాం, కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, సుధీర్ కుమార్, మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయంను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొరికిశాల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమంలో అస్వస్థతకు గురైన వారి యొక్క ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్. నాణ్యత లేని కూరగాయలు, ఫుడ్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండలం, కొరికిశాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం లో పురుగుల అన్నం తిని వాంతులు, వీరేచనాలు, కడుపునొప్పితో దాదాపు 31 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన్నారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి నేడు బిఆర్ఎస్ నాయకులతో కలిసి కస్తూర్బా గాంధీ విద్యాలయంను సందర్శించి, విద్యార్థుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే నాకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వండి అని తన ఫోన్ నెంబర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ విద్యార్థులు తినే ఆహారాన్ని విషంగా మార్చేస్తున్నారు. కస్తూర్బా గాంధీ కళాశాలలో కలుషితమైన ఆహారం తిని 31 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన్నారు. ఈ సంఘటన ఉదయమే జరిగింది కానీ ఈ విషయం బయటకు రాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నప్పటికి విద్యార్థుల పరిస్థితి విషమించటంతో మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వారికీ చికిత్స అందించడం జరిగింది. నేను గత శుక్రవారం రోజున ఇదే కస్తూర్బా స్కూల్ సందర్శించడం జరిగింది. ఆ రోజు కుళ్ళిపోయిన కూరగాయలు, సొరకాయలు ఇవన్నీ కూడా బాగాలేవు వాళ్లకు మెనూ ప్రకారం పెట్టాల్సినటువంటి కూడా ఫుడ్ పెట్టడం లేదు, పప్పు ఒక చెంచా,ఉల్లిగడ్డ పులుసు చేసి పెట్టడం జరిగింది. చాలామంది విద్యార్థులు చాలా తక్కువ కూర తక్కువ కలుపుకుని తింటా ఉన్నారు. కొంచెం ఎక్కువ వీళ్లకు క్వాంటిటీ ఇవ్వమని కూడా చెప్పడం జరిగింది.ఆ రోజు మండలానికి సంబంధించినటువంటి ఇరిగేషన్ ఏఈ ఈ స్కూల్ కి స్పెషల్ ఆఫీసర్ గా ఇక్కడకు రావడం జరిగింది, వారికీ కూడా విషయం చెప్పడం జరిగింది. ఆయన కూడా విద్యార్థులను కలిసి ఇక్కడ జరుగుతున్నటువంటి అన్ని విషయాలను తెలుసుకొని, పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, విద్యావ్యవస్థ సక్రమంగా నడిచేలా మీరు స్పెషలాఫీసర్ దృష్టి పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం మరి ఇంత నిర్లక్ష్యంగా ఉందనడానికి నిన్నొక్కటే రోజు మూడు స్కూల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలు. మొన్నటి రోజున విద్యార్థులు రోడ్డెక్కి నడుచుకుంటూ పోయి కలెక్టర్ కార్యాలయం పోయి తమ సమస్యలు చెప్పుకునే స్థితిని చూస్తే మరి ప్రభుత్వానికి పూర్తిగా నిర్లక్ష్య ధోరణి కనపడతా ఉన్నది. మేము కూడా బాధ్యత కలిగినటువంటి ప్రతిపక్ష పార్టీగా ఈ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా ఎక్స్పోజ్ చేసి ప్రభుత్వాన్ని అలర్ట్ చేయడం కొరకు కార్యక్రమాన్ని మేము చేస్తే ఇక్కడ ఉండేటువంటి నాయకులు మేము కమిట్మెంట్ తో చేస్తా ఉంటే మాపై విమర్శలు చేస్తున్నారు. నేను రాకుండా మీరు ఈ సమస్యలు రాకుండా చూసుకుంటే మిమ్మల్ని ప్రజలు అభినందిస్తారు. ఈ రోజు విమర్శలు చేయడం వల్ల సమస్య నుంచి తప్పించుకోలేరని, ఈరోజు మీకు అర్థమైంది. కాబట్టి ఇప్పటికైనా ఈ జిల్లాలో ఉండేటువంటి విద్యా వ్యవస్థ అదే విధంగా హెల్త్ డిపార్ట్మెంట్ రెండు కూడా నిర్లక్ష్య ధోరణి లో ఉన్నాయి. మరీ జిల్లా జనరల్ అసుపత్రిలోని కింది స్టాప్ అంతా కూడా మరి రాజకీయ ప్రమేయం తోటి నియమించబడ్డాయి. కాబట్టి అక్కడ ఎవరు కూడా సరిగా కో ఆపరేట్ చేయడం లేదు ఇక్కడ వంట వండే వాళ్ళలో ఏదో నిర్లక్ష్యం ఉందని చెప్పి మరి ఇక్కడ ప్రిన్సిపాల్ గారు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి వెంటనే ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునఃరావృత్తి కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ ని చర్యలు తీసుకోమని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు కూడా ఇక్కడ జరుగుతున్నట్టువంటి పరిణామాలను మీ పిల్లలు ఉన్నారు కాబట్టి వారి ద్వారా తెలుసుకుని మీరు ఇక్కడ మా దృష్టికి తీసుకురావాలని, ఎందుకంటే పిల్లలు చెప్పడానికి భయపడతా ఉన్నారు. ఎందుకంటే ఇక్కడ మేము ఉంటాము, మాకు ఎలాంటి పనిష్మెంట్స్ ఉంటాయో అని భయపడుతున్నారు. కాబట్టి మీరే పిల్లలు నుంచి సమాచారం సేకరించి మా దృష్టి తీసుకెళ్తే తప్పకుండా వీటిని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తెలియజేస్తూ.ఇప్పటికైనా స్పెషల్ కమిటీ నియమించి కనీసం వారంలో ఒకరోజు సర్ప్రైజ్ విజిట్ చేసి ఫుడ్ క్వాలిటీ ఎట్లుంది, ఎంత క్వాంటిటీ ఇస్తా ఉన్నారు, ఎడ్యుకేషన్ ఎట్లా ఉన్నది అనే విషయాలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కోరారు.

# మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి: డివైఎఫ్ఐ

హనుమకొండ, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మట్టితో తయారుచేసిన విగ్రహాలనే ప్రోత్సహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, డి.తిరుపతి కోరారు. హనుమకొండ, రాంనగర్ సుందరయ్య భవన్ లో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఓపి)తో తయారుచేసిన విగ్రహాల వలన పర్యావరణం కు హాని జరుగుతుందని, రసాయనాల వలన అవి తొందరగా నీటిలో కరగని, ఆక్సిజన్ స్థాయి తగ్గి నీటిలో జీవించే జీవరాశులకు హాని కలుగుతుందని నీరు కలుషితం అవుతుందని, చేపలు ఇతర జలచరాలు బతకడానికి ఇబ్బంది అవుతుంది. నేల స్వభావం దెబ్బతింటుంది. పిఓపి పొడి గాలిలో కలవడం వలన శ్వాస కోస సమస్యలు, చర్మవ్యాధులు వస్తాయని రాజస్థాన్ రాష్ట్రంలో తయారు అయిన పిఓపి కెమికల్స్ వలన భూమి, నీరు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, విగ్రహాల తయారీలో వాటిని నిషేధించాలని కోరారు. గతంలో 2021 వ, సంవత్సరంలో హైకోర్టు పిఓపి విగ్రహాలు వాడొద్దని తీర్పు ఇచ్చిందని దాన్ని అమలు చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారుచేసిన విగ్రహాలనే వాడాలని, పర్యావరణ శాఖ, గ్రేటర్ మున్సిపాలిటీ అధికారులు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు యం.సతీష్ అశోక్, సంతోష్, కుమార్, హర్ష, అనిల్ లు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్





ములుగు జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ను స్పెషల్ సీఎస్, కలెక్టర్, పిఓతో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి

మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ రోజు ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు. అనంతరం స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి వై టి సి లో భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న నీటి వరదలకు అత్యవసరంగా సహాయక చర్యలు అందించుటకు సిద్ధంగా ఉన్న 25 మంది ఏన్ డి ఆర్ ఎఫ్ బృందం ఉపయోగించు పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, డి డి పోచం, మండల ప్రత్యేక అధికారి రాంపతి, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన 2వ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025





తెలంగాణ బ్యూరో, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): మంగళవారం జరిగినటువంటి పోటీల్లో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. శేఖర్ విస్లావత్ ఘనంగా ప్రారంభించారు. ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆఫ్ చైర్మన్ శివ సేన రెడ్డి మరియు ప్రత్యేక అతిథిగా ఒలింపిక్ పతాక విజేత, అర్జున అవార్డి మన జీవన్ జీ దీప్తి పాల్గొన్నారు. శివసేన రెడ్డి మాట్లాడుతూ క్రీడలకు మన తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రాధాన్యతను మరియు 33 జిల్లాలలో ప్రభుత్వం క్రీడాకారుల వెలికితీసేటువంటి కార్యక్రమం సీఎం కప్ గురించి ప్రత్యేకంగా పారా క్రీడాకారుల అభ్యుదయానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఇటీవల విడుదల అయినటువంటి క్రీడా పాలసీ పారా క్రీడాకారులకు కూడా సమాన అవకాశాలు కల్పించామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చివరగా శివ సేన రెడ్డి దీప్తిని సన్మానించారు. తర్వాత అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ప్రశాంత్, పారాలంపిక్ కమిటీ ఆఫ్ ఇండియా కార్యనిర్వాహక సభ్యుడు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు సింగారపు బాబు, కోచ్ లు సురేష్, నాగరాజులు, పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సభ్యులు ఉప్పునూతుల రాజు, కళ్యాణ్ మరియు చింటూ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం - ప్రాణదానం

## ఎడవ సారి రక్తదానం చేసిన అచ్చునూరి కిషన్ ముదిరాజ్




ములుగు, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): మంగళవారం తన సతీమణి చందన పుట్టినరోజు సందర్భంగా హన్మకొండలోని రెడ్ క్రాస్ లో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ ప్రాణం విలువ వెలకట్టలేనిది, ఎన్ని ఆస్తులు ఉన్నా సేవా చేయడం, ఒకరికొకరు సహాయ చేయసుకోవడం మానవుల నైతిక బాధ్యత అని, శతృత్వం కన్న, మితృత్వం చాలా గొప్పదని, సేవా చేయడంలో ఉన్న ఆత్మ సంతృప్తి, ఎన్ని కోట్లు పెట్టిన రాదు అని తెలిపారు. కావున యువత సామాజిక స్పృహ కలిగి తోటివారికి ఏదోరకంగా సేవా చేసే అలవాటు చేసుకోవాలని, చేడు వ్యసనాలకు బానిసై తల్లిదండ్రులకు గర్భ శోకం తెవద్దని, జీవితం లో ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకోని ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని, సమాజంలో ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని యువతకు పిలుపునిచ్చారు.

# మహిళా డెయిరీ ఏర్పాటు చర్యలు చేపట్టాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



హనుమకొండ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు సమగ్ర ప్రణాళికను అధికారులు రూపొందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పలు శాఖల జిల్లా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణ, పాల సేకరణ, పాలు, పాల ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, తదితర అంశాలపై అధికారులు, ములుకనూరు డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డి తో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ ద్వారా పాలు, పాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. పాల ఉత్పతి పెంచేందుకు రైతులను ప్రోత్సహించాలని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డెయిరీ తోడ్పాడుతుందన్నారు. మహిళా సమాఖ్య ద్వారా ఏర్పాటు చేయనున్న డెయిరీ కి మంచి మార్కెట్ ఉంటుందని ఆకాంక్షించారు. డెయిరీ ద్వారా నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను తీసుకువద్దామన్నారు. ములుకనూరు మహిళా డెయిరీ సహకారం తీసుకుందామన్నారు. పాల సేకరణ నుండి మార్కెటింగ్ వరకూ అన్నీ కూడా ప్రణాళిక ప్రకారంగా నాణ్యతగా ఉండేలా ప్రజల మన్నన పొందేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళా డెయిరీ ద్వారా పాలు, పాల ఉత్పత్తులను తీసుకురావాలని అన్నారు. డెయిరీ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పాలు, పాల ఉత్పత్తికి మంచి బ్రాండ్ ను తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల డీఆర్డీవో లు మేన శ్రీను, కౌసల్య దేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**వేడి వేడిగా వండిన ఆహారపదార్థాలను పెట్టాలి**

**నాణ్యమైన ఆహారాన్ని మెనూ ప్రకారంగా ఇవ్వాలి**

**వంటగది నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలి**

**ఆదేశించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**





జనగామ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): మంగళవారం అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో జాఫర్ గడ్ మండలంలో పర్యటించారు. ముందుగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, నాలుగవ రకం కస్తూర్బ బాలికల వసతి గృహం, తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల రహదారి సౌకర్యాలు ను పరిశీలిస్తూ 3 విద్యాసంస్థలకు వెళ్లే దారి ఇబ్బంది కరం గా ఉండడాన్ని గుర్తించి, అంతర్గత రహదారుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, గర్ల్స్ హాస్టల్ లను సందర్శించి వంటగదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. కూరగాయలను పరిశీలించి ఎప్పటికప్పుడు తాజా వి తెప్పించుకోవాలని తెలియజేసారు. గర్ల్స్ హాస్టల్ పరిశుభ్రతను పరిశీలించి ప్రశంసించారు. ప్రతి రోజు ఇలాగే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట అదనపు డైరెక్టర్ సత్య మూర్తి, జిల్లా బాలికల పర్యవేక్షక అధికారి గౌసియా బేగం, మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి, ఇంజనీర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, కెజిబివి ప్రత్యేక అధికారి స్వప్న, గ్రామ పంచాయతీ సిబ్బంది గర్ల్స్ హాస్టల్ వార్డెన్ జ్యోతి ఉన్నారు.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో జరుగుతున్న చెట్లు తొలగింపు మరియు పరిసరాల క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవరణలో నిర్మించబోవు భవనాల, కంప్యూటర్ ల్యాబ్లు, తరగతి గదులు వాటికి అనుగుణంగా ప్రదేశాన్ని చదును చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో విస్తృతంగా ప్లాంటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే పనస, టెకోమో, తెల్ల గన్నేరు మరియు మందారం మొక్కలను విస్తృతంగా నాటాలని ఆదేశించారు. యూనివర్సిటీ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మరియు ఇంజనీరింగ్ సిబ్బంది, యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లపై చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం**



హనుమకొండ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ మార్గదర్శకాలు, నియమ నిబంధనలు స్కానింగ్ సెంటర్లు ఉన్న అన్నీ ఆసుపత్రులలో కచ్చితంగా పాటించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం అమలులో భాగంగా వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఈ చట్టం పరిధిలో రిజిస్టర్ అయిన సెంటర్స్ పై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని, చట్టప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలో ప్రభుత్వం నియమ నిబంధనలు కచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. లింగ నిర్ధారణ జరిపే వారి గురించి,చట్ట విరుద్ధంగా అబార్షన్లు నిర్వహించే వారి గురించిన సమాచారాన్ని తెలియజేసేందుకు సంబంధిత ఫోన్ నెంబర్ **6300030940** ను క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి ఆశా కార్యకర్త,అంగన్వాడి కార్యకర్తలకు తెలియజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం అనే వివరాలను తెలియజేసే పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా అప్పటికే ఆడపిల్ల కలిగి ఉన్న దంపతులకు లింగ సమానత్వం పై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ చేయాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ లీగల్ వాలంటీర్ల ద్వారా లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, వైద్య ఆరోగ్య శాఖకు సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా లింగ నిష్పత్తి తగ్గడానికి కారణాలను విశ్లేషిస్తూ దానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా తనిఖీలు చేసి 8 సెంటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఏసిపి నరసింహారావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ మల్లయ్య, బన్ను ఆరోగ్య సేవల సొసైటీ ప్రతినిధి నీతి, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మంజుల, డెమో అశోక్ రెడ్డి, గణాంక అధికారి శ ప్రసన్నకుమార్, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్**



హనుమకొండ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లాలో పైలట్ గ్రామాలైన హసన్ పర్తి మండలం పెంబర్తి, ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి గురించి కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఇల్లు మొదలు పెట్టని, బేస్మెంట్ వరకు వచ్చి ఆగిన ఇండ్ల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టి ఆరు నెలలు అవుతుందని, ఇంకా ఇండ్ల నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడం సరైంది కాదన్నారు. నిర్మాణ పనులు వేగంగా సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం రూ. 5 లక్షల ను మంజూరు చేస్తుందని, వివిధ దశలకు ప్రభుత్వం అందిస్తున్నందున లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన ఇండ్ల నిర్మాణ పనులు మరింత ముందుకు సాగాలని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు అలాగే నిలిపివేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ముందుకు సాగకపోతే వాటిని క్యాన్సిల్ చేసి తదుపరి జాబితాలోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామన్నారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, ఎల్కతుర్తి తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో రవి, ఇతర అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమధ్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఈ ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. పాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 3,36,136 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని ఆయన తెలిపారు. వారి అందరికీ మాత్రలు అందించాలని తెలిపారు. ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలి అన్నారు. ప్రజలకు అర్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు మరియు మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 11వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని, అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలలకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ స్పందన, డాక్టర్ మధురం, డాక్టర్ భూపాల్ రెడ్డి, ఎండి ఫయాజుద్దీన్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేయాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తరచుగా తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణపై ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని మండలాలకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారులను నియమించామని, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థుల శ్రేయస్సు, భద్రత, మరియు శిక్షణా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వసతి గృహాలు మరియు పాఠశాలల నిర్వహణ పట్ల నిత్యమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు పోషకాహార భోజనాలు, పరిశుభ్రత, విద్యా సామగ్రి, మరియు మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యా రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు అనుగుణంగా ప్రతి అధికారి తమ బాధ్యతను నిష్ఠతో నిర్వర్తించాలని అన్నారు. అధికారులు తరచుగా పాఠశాలలు సందర్శించి అక్కడి విద్యా, భద్రతా, మౌలిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరాలను సమీక్షించాలని సూచించారు. గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్ఫూర్తి కార్యక్రమం, అధికారుల తరచుగా ప్రభుత్వ విద్యా సంస్థల తనిఖీల వల్ల వసతి గృహాలు, పాఠశాలల నిర్వహణలో గణనీయమైన మార్పు వచ్చిందని కలెక్టర్ అన్నారు. తహసీల్దారులు, ఎంపీడీవోలు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు వెంటనే స్పందించాలన్నారు. ఈ చర్యల ద్వారా జిల్లాలో విద్యా ప్రమాణాలు పెరిగి, విద్యార్థుల అభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# సరిపడినంత యూరియా అందుబాటులో ఉంది

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**కూరగాయల నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**పిల్లల విద్య అభ్యసనంలో (AI) విద్యా బోధన అందించాలి**



వరంగల్ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం ఖానాపూర్ మండలం బుధరావుపేట, పిఎసిఎస్ జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్, ఎం జె పిఏ నెక్కొండ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పిఎసిఎస్ బుధరావుపేట ఆకస్మికంగా సందర్శించి రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి, అధైర్య పడకూడదని సరిపడనంత యూరియా నిలువలు జిల్లాలో ఉన్నాయని, ప్రతి ఒక్క రైతుకు యూరియా సరఫరా చేయడం జరుగుతుందని, అన్నారు. పిఎసిఎస్ లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి ఫోన్ పే ద్వారా రైతులకు యూరియా సరఫరా చేయాల్సిందిగా ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. రైతుల తాకిడి ఎక్కువగా ఉన్నందున బుధరావుపేటలో పిఎసిఎస్ సెంటర్ను ఏర్పాటు చేయవలసిందిగా జేడి అగ్రికల్చర్ అనురాధ కు పలు సూచనలు ఇచ్చారు. ఏరువాక సాగు బడి పంటల ఆరోగ్య దీపిక కార్డును ప్రతి ఒక్క రైతుకు అందించాలని ఆ కార్డు తో పిఏసిఎస్ సెంటర్స్ కి రావలసిందిగా జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. ప్రతి రైతు ఎకరానికి ఎంత యూరియా వాడాలి అనేది ఈ కార్డు ద్వారా వ్యవసాయ శాస్త్రజ్ఞులకు వారు క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ఈ కార్డును చూపించి వారి పంట వివరాలను తెలుసుకొని ఏ ఏ జాగ్రత్తలు పాటించాల్సిందిగా శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం బుదరావుపేట జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ను ఆకస్మికంగా తనఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. స్కూల్లో పిల్లలకు విద్య అందించే విధానాన్ని పిల్లల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులు రైట్ టు ఈక్వాలిటీగా ఉండాలని, టీచర్లు మాత్రమే పాదరక్షలతో క్లాసు రూముల కు వెళ్తున్నారని, అదే విధంగా పిల్లలు కూడా వారి వారి పాదరక్షలను ధరించే క్లాస్ రూములకు వెళ్లవలసిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు. పిల్లలకు సబ్జెక్టు మీద ఎలాంటి పట్టు ఉందో అని స్వయంగా పిల్లలకు ఇంగ్లీషు,హిందీ పాఠ్యాంశాలను చదివించారు. 9వ తరగతి పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. హిందీ సబ్జెక్టులో కొంచెం పిల్లలకి అర్థం అయ్యేలా బోధించాలని హిందీ టీచర్ ను ఆదేశించారు. క్లాస్ రూమ్ లో డిజిటల్ ప్యానెల్ మరియు కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న కంప్యూ టర్లు నిరుపయోగంగా ఉన్నందుకు ల్యాబ్ ఇంచార్జ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజిటల్ ప్యానెల్ మరియు కంప్యూటర్స్ లను రిపేరు చేయించి వాడుకోలేక తీసుకురావాల్సిందిగా సూచించారు. మిడ్ డే మీల్స్ భోజనశాలను , స్టోర్ రూమ్ ను పరిశీలించి నాణ్యత లేని బియ్యాన్ని వాడకూడదని, తాజా కూరగాయలు వాడాలని ఇంచార్జ్ ను ఆదేశించారు. నాణ్యతతో రుచికరమైన భోజనం చేయడంతో పాటు వంటల్లో కారం తగ్గించాలని వంట మనుషులను ఆదేశించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి పిల్లలతో వారి స్కూల్ గురించి విద్యాబోధన, రోజువారీగా భోజనం ఎలా ఉంటుంది అనే అంశంపై పిల్లలతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల కనీస అవసరాలు మరియు భోజన శాలను పరిశీలించి భోజనంలో అధిక కారాన్ని వేస్తున్నందున కుక్ ను మందలించి కారం తగ్గించాలని , కారం ఎంతవేయలో తూకం వేసి హాస్టల్ ఇంచార్జ్ కి సుంచించారు. స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు. కంప్లైంట్ డార్మెంటరీకి దగ్గరలో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ సైన్స్ పట్ల వారికి ఉన్న అవగాహన వారి మాటల్లో తెలుసుకున్నారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం విషయంలో కావచ్చు విద్యాబోధన విషయంలో గానీ ఏ విధమైన సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్ దేనని, పిల్లల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ జయశ్రీ కిసూచించారు. కూరగాయల స్టోరేజ్ రూమ్ ను పరిశీలించి కుళ్లిపోయిన టమాటా బీట్రూట్ ను సరఫరా చేసినా కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ సరఫరా చేసే నిత్యావసరాలైన కూరగాయలు, పప్పు దినుసులు పాలు

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరఫరా చేస్తున్నారా లేదా అనేది పాఠశాల యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి అగ్రికల్చర్ అనురాధ ఖానాపూర్ తహసిల్దార్ రమేష్ , ఏ వో శ్రీనివాస్ తదితరులు వారి వెంట ఉన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**వర్షాకాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలి**

**వైద్యులు అప్రమత్తం గా ఉండాలి**

**యూరియా అమ్మకం సజావుగా సాగాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఘనపూర్ లోని తెలంగాణ సాంఘిక ఆశ్రమ పాఠశాల/ హాస్టల్ ను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్లో సానిటేషన్ నిర్వహణ, అలాగే వంటగదిని పరిశీలించారు. వర్షాకాల నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వర్షపు నీరు ఎక్కడ ఆగకుండా చూడాలన్నారు పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలన్నారు. వంటగదిని పరిశీలిస్తూ... వంటకు ఉపయోగించే ప్రతి వస్తువు నాణ్యతతో ఉండాలని, తాజా కూరగాయలను మాత్రమే వాడాలని.. మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. వంటకి ముందు, ఆ తరువాత కూడా వంటగది ని నీట్ గా కడిగి పెట్టి నీట్ గా పెట్టుకోవాలన్నారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ... వంద శాతం ఉత్తీర్ణత వచ్చేలా కష్ట పడాలన్నారు ఇబ్బంది గా ఉండే సబ్జెక్ట్ లా మీద మరింత ఫోకస్ పెట్టి చదవాలన్నారు. ఎలాంటి మొహమాటం లేకుండా అర్థం కానీ పాఠాలను ఉపాధ్యాయులను అడిగి డౌట్స్ క్లియర్ చేసుకోవాలన్నారు. కంప్యూటర్ క్లాస్ రూమ్ లో ఉన్న విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారు. ఎలా నేర్చుకుంటున్నారని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సిహెచ్సి ని సందర్శించి... ఓపి రిజిస్టర్ను, సిబ్బంది రిజిస్టర్ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఓపి కొచ్చే ప్రతి పేషెంట్ కి మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా పరీక్షలు జరపాలన్నారు. ముందస్తుగా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఇన్ పేషెంట్ వార్డ్ ను సందర్శించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.. డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా.. మందులు సమయానికి ఇస్తున్నారా అని పేషెంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంనీ (పి ఏ సి ఎస్) తనిఖీ చేసి పలు సూచనలు చేసారు. ఒకే రైతు గనుక రిపీటెడ్ గా వచ్చినట్లయితే వారిని గుర్తించి డాక్యుమెంట్స్ పరిశీలించి వెరిఫై చేసిన తరువాతనే వారికి యూరియా ఇవ్వాల్సిందిగా సూచించారు. జిల్లాలో యూరియా సరిపడ ఉందని ఎక్కడ కూడా కొరత అనేది లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని, తహసీల్దార్,వైద్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

# రాజకీయ నాయకులు హుందాగా ప్రవర్తించాలి

**నాయకులు భాష వాడకంలో జాగ్రత్తగా ఉండాలి**

**పత్రికా రంగంలో భాష చాలా ముఖ్యం**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వెల్లడి**



హైదరాబాద్, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): భాష విషయంలో రాజకీయ నాయకులు మరింత హుందాగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందని, యూట్యూబ్ లాంటి మాధ్యమాల్లో కొంతమంది జర్నలిస్టులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. పత్రికా రంగంలో భాష చాలా ముఖ్యం అని ఆయన తెలిపారు. నాయకులు భాష వాడకంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సీనియర్ సంపాదకులు ఇనగంటి వెంకట్రావు రచించిన విలీనం – విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ సభ మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సభకు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకయ్య నాయుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని నేటి యువత తప్పనిసరిగా చదవాలి. ఇందులో ప్రస్తావించిన ముఖ్యమంత్రుల పరిపాలన, వారి విజ్ఞానం, ఆచరణ శైలి తదితర అంశాలను తెలుసుకోవచ్చు.

పత్రికలు సమాజానికి దర్పణం వంటివి. సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు సమగ్రంగా తెలియజేయడం పాత్రికేయుల బాధ్యత అని అన్నారు. అలాగే నా జీవితంలో రెండు సందర్భాల్లో కంటతడి పెట్టాను. ఒకసారి మా తల్లి గుర్తుకు వచ్చినప్పుడు, ఎందుకంటే నేను ఆమెను ఎప్పుడూ చూడలేదు. రెండోసారి నాకు రాజకీయాల్లో ఉండాలని లేని పరిస్థితుల్లో, పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నన్ను ఉపరాష్ట్రపతిగా ప్రకటించినప్పుడు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ నేను పార్టీ ఆఫీస్‌కు కూడా పోలేదు అని వెంకయ్య నాయుడు చెప్పారు. ఇనగంటి వెంకట్రావు తరం జర్నలిస్టులకు స్ఫూర్తిగా నిలిచారని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన విలీనం – విభజన పుస్తకం కేవలం పుస్తకమే కాదు, మంచి నవలల్లా ఆసక్తికరంగా ఉందని ప్రశంసించారు. వెంకయ్య నాయుడు బీజేపీ కేంద్ర అధ్యక్షులుగా పని చేయడం ఆయన ప్రతిభకు నిదర్శనం అని, ఆయన నిర్వహించిన అనేక పదవులకు ఆయన వన్నె తెచ్చినారని కొనియాడారు. అప్పటి అసెంబ్లీ సమావేశాల్లో దివంగత జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు వాగ్దాటితో సభలో అందరి ప్రశంసలు పొందేవారని గుర్తు చేశారు.

# సైబర్ మోసాల పట్ల హెచ్‌డీఎఫ్‌సీ హెచ్చరిక




తెలంగాణ బ్యూరో, ఆగష్టు 05 (తీన్మార్ న్యూస్): సైబర్ మోసాల పట్ల ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మంగళవారం కీలక హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా తమ బ్యాంకు కస్టమర్లు ఏపీకే (ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్) మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏపీకే స్కామ్‌లో సైబర్ మోసగాళ్లు సాధారణంగా బ్యాంక్ ఉద్యోగులు లేదా ప్రభుత్వ అధికారుల పేర్లతో నటించి సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలను ఉపయోగిస్తున్నారు. కస్టమర్లతో మాట్లాడిన తర్వాత ఏపీకే ఫైల్స్ పంపి తమ స్మార్ట్‌ఫోన్‌లలో ఇన్‌స్టాల్ చేయమని కోరుతున్నారు. అనంతరం కస్టమర్ల స్మార్ట్‌ఫోన్‌లను తమ కంట్రోల్‌లోకి తీసుకుంటున్నారని, బ్యాంకు ఖాతాల్లో ఉండే సొమ్మును కాజేస్తున్నట్టు బ్యాంకు తెలిపింది. ఏవైనా మెసేజ్‌ల రూపంలో తమ ఫోన్‌కు ఏపీకే ఫైల్స్ వస్తే, అటువంటి వాటిని డౌన్‌లోడ్ చేయడం, ఉపయోగించడం లాంటిది చేయొద్దని స్పష్టం చేసింది. కస్టమర్లు థర్డ్ పార్టీ యాప్స్‌ను అస్సలు వాడొద్దని, ఏవైనా లింక్‌లు వస్తే అవి విశ్వసనీయమైనవేనా కాదా తనిఖీ చేసుకోవాలని పేర్కొంది. సైబర్ మోసగాళ్లు ఏపీకే ఫైల్స్‌ను స్మార్ట్‌ఫోన్‌లకు పంపి, వాటిని ఇన్‌స్టాల్ చేసేలా ప్రేరేపిస్తారు. ఆ త్ర్వాత సదరు ఫోన్‌లపై పూర్తి నియంత్రణ తీసుకుని కాల్స్, మెసేజ్‌లను మరొక డివైజ్‌కు షేర్ చేసుకుంటారు. ఆ తర్వాత కస్టమర్ ఫోన్‌లో ఉండే మొత్తం డేటాను దొంగిలిస్తారు. బ్యాంక్ ఖాతా యాక్సెస్ చేయవచ్చు, లావాదేవీలు నిర్వహించవచ్చని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ హెచ్చరించింది.

# ఆస్పిరేషన్ జిల్లా నుండి ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): జిల్లా ఆస్పిరేషన్ జిల్లాగా కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచే ఇన్స్పిరేషన్ జిల్లాగా రూపాంతరం చెందాలనే లక్ష్యంతో ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ బాటిల్ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రణాళిక అధికారి (సిపిఓ) సంజీవరావు అధ్యక్షత వహించగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిపిఓ సంజీవరావు మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి లో భాగంగా జిల్లాలో వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు విశేష కృషి చేస్తున్న కలెక్టర్ ను అధికారులు సన్మానించారు అనంతరం, కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్‌గా గుర్తింపు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు నీతి అయోగ్ సంయుక్తంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలో అనేక రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రతి ఉద్యోగి సమర్థంగా పనిచేయడంతోనే జిల్లా ఈ స్థాయికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అన్ని విభాగాల సమన్వయంతో కార్యాచరణ చేపడుతున్నామని, దీని ద్వారా జిల్లా దేశవ్యాప్తంగా ఆదర్శ జిల్లాగా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలు తవ్వాలి అనే పిలుపుతో జిల్లాలో చేపట్టిన సామూహిక కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల నుండి ప్రారంభమై జిల్లావ్యాప్తంగా విస్తరించి, దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పిల్లలలో పోషకాహార లోపం, ఎనీమియా వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మునగాకు వంటివి ఆహారంలో చేర్చడం ద్వారా ఎనీమియా రాకుండా నియంత్రించవచ్చని వివరించారు. వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లాలో అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించి ఆహారపు అలవాట్లను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి స్మార్ట్ అంగన్వాడీలు, డిజిటల్ తరగతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వంటివి ఉపయోగపడుతున్నాయని, సిడిపిఓ, సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. రేగళ్ల అంగన్వాడీ కేంద్రంలో గతంలో చీకటి, ఉక్క పోత వల్ల పిల్లలు రావడం తగ్గిపోయిందని, ఇప్పుడు విద్యుత్, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేయడం వల్ల పిల్లల హాజరు పెరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రం మరియు ప్రతి పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఉన్నటువంటి సమస్యలు మరియు వాటి పరిష్కారాలను నివేదికల సమర్పించడం ద్వారా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని అన్నారు. దీని ద్వారా విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి శాఖలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో సమన్వయంగా ముందుకు సాగాలని, ప్రతి కార్యక్రమాన్ని లక్ష్య ప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరు దేశవ్యాప్తంగా ఆదర్శ అభివృద్ధి జిల్లాగా వినిపించేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆకాంక్షిత అభివృద్ధి లక్ష్యాల్లో విశేష కృషి చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి ( రిటైర్డ్) మరియు ఉద్యోగులకు, సిబ్బందికి 133 మందికి మెడల్స్, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. వారి సేవలను గుర్తించి మెచ్చుకోవడం ద్వారా మరింత ఉత్సాహంతో సేవలందించేందుకు ప్రతి ఉద్యోగి ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ మరియు ప్రణాళిక శాఖ తదితరులు శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులు పెంచాలి



హైదరాబాద్, ఆగస్టు 05 (తీన్మార్ న్యూస్): ఉపాధి హామీ నిధులు పెంచాలని, నిధుల కోతలతో గ్రామీణాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ తో కలసి కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో భేటీ అయ్యారు. అనంతరం శాఖపరమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను పెంచాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. గత ఏడాది కేంద్రం రూ.12 కోట్ల పని దినాలు మంజూరు చేసినప్పటికీ ఈ సంవత్సరం కేవలం 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేయడం గ్రామీణాభివృద్ధికి అడ్డంకిగా మారిందని ఆమె పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధితో పాటు మౌలిక సదుపాయాలు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఉపాధిపై ఆంక్షలు లేకుండా నిధులను పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందచేశారు. సీతక్క విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సమాచారం.

# అక్షర్ పటేల్ రీఎంట్రీ.. కరుణ్ నాయర్‌పై వేటు!!

### వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ లో పలువురికి ఉద్వాసన పలికే చాన్స్



ఇంగ్లండ్ పర్యటనను విజయంతో ముగించిన టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసుకుంది. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. ఇంగ్లండ్ పర్యటన అనంతరం టీమిండియాకు 35 రోజుల విశ్రాంతి లభించనుంది. ఆసియా కప్ 2025 వరకు టీమిండియాకు మ్యాచ్‌లు లేవు. ఆ తర్వాత వెస్టిండీస్‌తో అక్టోబర్‌లో సొంతగడ్డపై రెండు టెస్ట్‌ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కోసం ఎంపికయ్యే భారత జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. భారత పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉండనున్న నేపథ్యంలో టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగుతుంది. ఈ క్రమంలోనే అక్షర్ పటేల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లండ్ గడ్డపై అద్భుతంగా రాణించిన రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో పాటు కుల్దీప్ యాదవ్ జట్టులో కొనసాగనున్నారు. బంగారం లాంటి అవకాశాన్నిచేజార్చుకున్న కరుణ్ నాయర్‌పై వేటు పడనుంది. 8 ఏళ్ల తర్వాత భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్ 8 ఇన్నింగ్స్‌ల్లో 25.62 సగటుతో 205 పరుగులే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. మరోవైపు సాయి సుదర్శనత్ అతని కంటే మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. దాంతో వెస్టిండీస్‌తో సిరీస్‌కు ఎంపిక చేసే జట్టులో కరుణ్ నాయర్‌పై వేటు పడే ఛాన్స్ ఉంది. అతని స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వవచ్చు. అతనికి భారత గడ్డపై మెరుగైన రికార్డ్ ఉంది. పైగా జట్టులో చోటు కోసం అతను మరింత ఫిట్‌గా తయారయ్యాడు. ఇంగ్లండ్ గడ్డపై అవకాశం అందుకోని అభిమన్యు ఈశ్వరన్‌ను పరిగణలోకి తీసుకోవచ్చు. తీవ్రంగా గాయపడిన రిషభ్ పంత్ కూడా కోలుకొని జట్టులోకి రానున్నాడు. రిజర్వ్ వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ కొనసాగనున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్‌ను విశ్రాంతి ఇవ్వవచ్చు. ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలు జట్టులో కొనసాగనున్నారు.

వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడే భారత జట్టు(అంచనా)

శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్(కీపర్), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ

# ధనశ్రీ వర్మ ప్రశాంతంగా, ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చింది



టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజేంద్ర చాహల్‌తో విడాకుల తరువాత కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ దుబాయ్‌కు మకాం మార్చేసింది. చిన్నప్పటి నుంచి ఎక్కువగా దుబాయ్‌లోనే గడిపిన ధనశ్రీ.. ఇటీవల నగరాన్ని తిరిగి సందర్శించింది. దుబాయ్‌లో విహరిస్తూ.. అక్కడ తీసుకున్న పిక్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఓ జీవితాంతం అనిపించిన ఆ తరువాత మళ్లీ దుబాయ్‌కి తిరిగి వచ్చాను. నేను ఇక్కడే పెరగడంతో నాకు చాలా ముఖ్యమైన జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ నగరం ఎంతగా అభివృద్ధి చెందిందో చూడటం నా హృదయాన్ని కదిలించింది. ఈ అందమైన హిందూ ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా ఉంది. శాంతియుతంగా, శక్తివంతంగా, సంస్కృతి, సమాజాన్ని స్వీకరించడంలో ఈ నగరం ఎంత దూరం వచ్చిందో గుర్తుచేస్తుంది. వృద్ధి, మూలాలు, పునఃసంయోగానికి కృతజ్ఞతలు..” అంటూ ఆమె రాసుకొచ్చారు. దుబాయ్ వాస్తుశిల్పపరంగానే కాకుండా.. విభిన్న సంస్కృతులు, మత సామరస్యాన్ని స్వీకరించడంలో కూడా ఎలా మారిపోయిందో ఆమె వివరించింది. యుజ్వేంద్ర చాహల్-ధనశ్రీ వర్మ డిసెంబర్ 2020లో వివాహం చేసుకున్నారు. ఏడాదిన్నరపాటు కలిసి ఉన్న ఈ జంట.. ఆ తరువాత విభేదాలు రావడంతో దూరంగా ఉన్నారు. జూన్ 2022 నుంచి ఇద్దరు విడిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5న విడాకుల కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బాంద్రాలోని ముంబై ఫ్యామిలీ కోర్టులో వీరికి విడాకులు మంజూరు చేసింది. ధనశ్రీ వర్మకు చాహల్ 4 కోట్ల రూపాయల కంటే ఎక్కువ భరణం ఇచ్చారని ప్రచారం జరిగింది. చివరి రోజు విడాకుల విచారణ సందర్భంగా చాహల్ “బి యువర్ ఓన్ షుగర్ డాడీ” అని రాసి ఉన్న టీషర్ట్ ధరించి రావడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి ధనశ్రీ వర్మను సోషల్ మీడియాలో ‘షుగర్ డాడీ’ అంటూ నెటిజన్లు, చాహల్ అభిమానులు విమర్శిస్తున్నారు. తాజాగా రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో చాహల్ కామెంట్స్ చేసిన కాసేపటికే.. ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో పిక్స్‌ను షేర్ చేసింది. వివాదం సృష్టించే ఉద్దేశం తనకు లేదని చెప్పిన చాహల్.. ఇన్‌డైరెక్ట్‌గా ధనశ్రీ వైపు జరిగిన తప్పు కారణంగానే విడాకులు తీసుకున్నట్లు చెప్పాడు. మొదట్లో తాను స్పందించకూడదని అని అనుకున్నానని.. ఇప్పుడు ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోకుండా వదిలేయాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. తాను ఎవరినీ అవమానించలేదని.. సందేశాన్ని మాత్రమే తెలియజేయాలని అనుకున్నానని చెప్పుకొచ్చాడు. చాహల్ ఈ కామెంట్స్ చేసిన తరువాత ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక పోస్ట్‌ను షేర్ చేసింది. చాహల్ ఎలాంటి కామెంట్స్ చేసినా.. తాను ప్రశాంతంగా ఉంటానని ఆమె ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చిందంటూ నెటిజన్లు అంటున్నారు.

# భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో పలు రికార్డులు నమోదు



ఇది సాధారణ టెస్ట్ సిరీస్ కాదు. ఇటీవల కాలంలో జరిగిన ఆల్ టైమ్ బెస్ట్ సిరీస్?లలో అండర్సన్- తెండుల్కర్ ట్రోఫీ టాప్ లిస్టులో ఉంటుందని చెప్పవచ్చు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు జరిగిన 854 టెస్టు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. అందులో కేవలం రెండు సందర్భాల్లోనే 7,000ం పరుగులు నమోదయ్యాయి. ఈ రెండింటిలో తాజా అండర్సన్-తెండుల్కర్ ట్రోఫీ ఒకటి. 1993లో జరిగిన యాషెస్ సిరీస్ (6 మ్యాచ్‌లు, 7,221 పరుగులు) తర్వాత, ఇప్పుడు ఇంగ్లాండ్-భారత్ 2025 (5 టెస్టులు, 7,187 పరుగులు) సిరీస్ ఈ ఘనతను సాధించింది. సిరీస్‌లో మొత్తం 7,187 పరుగులు నమోదు కావడం చరిత్రలోనే రెండోసారి. ఓ వైపు ఇంగ్లాండ్ బ్యాటర్లు, మరోవైపు భారత యువ బ్యాటర్ల అద్భుత ప్రదర్శనతో అభిమానులకు ఎన్నో ఆహ్లాదకరమైన క్షణాలు దక్కాయి. మొత్తం 19 సెంచరీలు, 470 బౌండరీలు కేవలం ఇండియా ఆటగాళ్లవే కావడం, రెండు దేశాల కలిపి పరుగుల వరదలో కొత్త అధ్యాయం మొదలైంది. ఈ సిరీస్‌ని టెస్ట్ క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సిరీస్‌లో మొత్తం 754 పరుగులు చేసి, గ్రాహమ్ గూచ్ (752 %-% 1990) రికార్డును అధిగమించాడు. ఇండియా తరఫున టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా గిల్ రికార్డును నెలకొల్పాడు. అంతే కాదు, సిరీస్‌లో నాలుగు సెంచరీలు బాదడం ద్వారా డాన్ బ్రాడ్‌మన్, కోహ్లీ, గావస్కర్ లాంటి దిగ్గజాల సరసన నిలిచాడు. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ తన 13వ సెంచరీని భారత్‌పై నమోదు చేసి, ఒకే జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన ఇంగ్లాండ్ బ్యాటర్‌గా చరిత్రలో నిలిచారు. అలాగే సొంత గడ్డపై భారత్‌పై 2,000 పరుగుల మైలురాయిని దాటిన రెండో ఆటగాడిగా డాన్ బ్రాడ్‌మన్ తరువాత రూట్ నిలిచారు. మరోవైపు జడేజా ఈ సిరీస్‌లో ఆరు హాఫ్ సెంచరీలు బాది కొత్త రికార్డు నెలకొల్పారు. తాజాగా ముగిసిన ఐదో టెస్టులో ఇండియా 6 పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించింది. ఇది భారత టెస్టు చరిత్రలో అత్యంత తక్కువ మార్జిన్ విజయం. చివరి రోజు మ్యాచ్ ఉత్కంఠ కొనసాగింది. 339-6తో బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్?ను టీమ్‌ఇండియా 28 పరుగులిచ్చి చివరి నాలుగు వికెట్లు పడగొట్టి చిరస్మరణీయ విజయం అందుకుంది. 1993లో జరిగిన యాషెస్ సిరీస్‌లో మొత్తం 6 మ్యాచ్‌లలో 7,221 పరుగులు నమోదయ్యాయి. అయితే అది ఆరు టెస్టు మ్యాచ్?ల సిరీస్. కానీ, ఐదు టెస్టుల సిరీస్ తీసుకున్నట్లైతే మాత్రం ఆ రికార్డ్ బ్రేక్ అయినట్లే. ఈసారి ఇంగ్లాండ్ ఇండియా సిరీస్‌లో 7,187 పరుగులు నమోదు కావడంతో 30 ఏళ్ల రికార్డు పక్కనపడింది.

# మళ్లీ బ్యాట్ పట్టిన సూర్యకుమార్



భారత T20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కొన్ని రోజుల కిందట స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. త్వరలోనే ఆసియా కప్ 2025 జరగనున్న తరుణంలో టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్ వచ్చింది. సర్జరీ తర్వాత భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మొదటిసారి ప్రాక్టీస్ కోసం వచ్చాడు. గత వారం సూర్యకుమార్ యాదవ్ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడని తెలిసింది. దాంతో ఆసియా కప్ టోర్నీకి సూర్య అందుబాటులో ఉంటాడని తేలడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూలై నెలలో జర్మనీలో ఈ సూర్యకుమార్‌కు స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ జరిగిందని తెలిసిందే. సూర్యకుమార్ యాదవ్ కడుపు దిగువ కుడి భాగంలో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ నుంచి కోలుకుంటున్నాడు. సర్జరీ తరువాత కొన్ని రోజుల నుంచి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ వైద్య సిబ్బంది పర్యవేక్షణలో సూర్య ఉన్నాడు. సెప్టెంబర్ 9 నుండి ప్రారంభమయ్యే ఆసియా కప్ కి ముందు అతను జట్టుతో చేరనున్నాడని కన్ఫామ్ అయింది. ఈసారి ఆసియా కప్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో నిర్వహించాలని ఏసీసీ ఇటీవల ప్రకటించింది. మొదట ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్‌తో సూర్యకుమార్ యాదవ్ కమ్ బ్యాక్ చేయాల్సి ఉంది. అయితే ఈ సిరీస్ వచ్చే ఏడాది వరకు వాయిదా పడింది. దాంతో టీ20 కెప్టెన్ సూర్య నేరుగా ఆసియా కప్‌లో ఆడనున్నాడు. సూర్యను దిలీప్ ట్రోఫీలో వెస్ట్ జోన్ జట్టులో కూడా చేర్చారు. కానీ స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ కారణంగా సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నమెంట్‌ను వదులుకోవలసి వచ్చింది. ఆసియా కప్‌లో పాకిస్తాన్ తో ఆడవద్దని టీమిండియాపై ఒత్తిడి పెరుగుతోంది. దీనికి తోడు ఇటీవల జరిగిన రిటైర్డ్ క్రికెటర్ల లెజెండ్స్ టోర్నీలో సెమీఫైనల్లో పాకిస్తాన్ తో తాము ఆడే ప్రసక్తి లేదని భారత ఆటగాళ్లు స్పష్టం చేశారు. వారి నిర్ణయాన్ని స్పాన్సర్లు సైతం స్వాగతించారు. దాని ఫలితంగా పాకిస్తాన్ జట్టు నేరుగా ఫైనల్ చేరింది. అదే సమయంలో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటన రావడంతో పాకిస్తాన్ తో మ్యాచులు ఆడటం అవసరమా.. ఆ దేశాన్ని మరింత దెబ్బకొట్టాలన్న డిమాండ్ వచ్చింది. భారత ప్రజల ప్రాణాలు తీసిన నేరస్తులు పాకిస్తాన్ ఉగ్రవాదులు అని, అలాంటి దేశంతో మ్యాచులు ఆడటం వృథా అని కొందరు.. జాతీయ భద్రతకే ముప్పు కలిగించిన దేశంతో ఏ టోర్నీల్లోనూ పాల్గొనవద్దన్న డిమాండ్స్ పెరుగుతున్నాయి. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ ఆసియా కప్ ద్వారా జట్టులోకి తిరిగి రానున్నాడు. ఇదే ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌పై వివాదం చెలరేగింది. కొంతమంది ఈ మ్యాచ్‌ను వ్యతిరేకిస్తున్నారు. పాకిస్తాన్‌తో ఆడి వారిని వీలుచిక్కినప్పుడల్లా చిత్తుగా ఓడించాలని మరికొందరు కోరుకుంటున్నారు. భారత్, పాకిస్తాన్‌తో ఆడకపోతే, ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో టీమిండియాకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# సిరాజ్ టీమిండియా మెక్‌గ్రాత్

### వెంకటపతి రాజు ప్రశంసల జల్లు



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై మాజీ క్రికెటర్, తెలుగు తేజం వెంకటపతి రాజు ప్రశంసల జల్లు కురిపించారు. ఇంగ్లండ్ గడ్డపై సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చాడని కొనియాడారు. సిరాజ్‌ను మెక్‌గ్రాత్‌తో పోలుస్తూ సునీల్ గవాస్కర్ ప్రశంసించాడని గుర్తు చేశారు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. ఈ విజయంపై మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన వెంకటపతి రాజు.. సిరాజ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. ‘మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడాడు. ఈ సిరీస్‌లో ఐదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడిన ఏకైక పేసర్ అతనే. ఇది చాలా గొప్ప విషయం. సునీల్ గవాస్కర్ కూడా అతన్ని కొనియాడారు. సిరాజ్‌ను గ్లెన్ మెక్‌గ్రాత్‌తో పోల్చారు. ఇది సిరాజ్ సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. కీలక సమయాల్లో అతను పట్టుదలతో బౌలింగ్ చేశాడు. ఇది అంత సులువు కాదు. ఎంత పెద్ద సవాల్ ఎదురైతే.. సిరాజ్ అంత బాగా రాణిస్తాడు. హ్యారీ బ్రూక్ క్యాచ్ చేజార్చిన తర్వాత.. సిరాజ్ పుంజుకున్న తీరు అద్భుతం. అతను చేసిన పోరాటం ప్రశంసనీయం. నిలకడగా బౌలింగ్ చేయడం అంత సులువు కాదు. మిగతా బౌలర్లంతా మధ్య మధ్యలో బౌలింగ్ చేశారు, కానీ సిరాజ్ ఆఖరి వరకు నిలకడగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్ కండిషన్స్‌లో ఆడటం బిగ్ ఛాలెంజ్. భారత్ ఇంత బాగా ఆడుతుందని ఎవరూ ఊహించలేదు. కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతం. యశస్వి జైస్వాల్ కూడా బాగా ఆడాడు. కానీ ఇంకా కొంచెం పరిణితి చెందాలి. భవిష్యత్తులో అతను చాలా పరుగులు చేస్తాడని భావిస్తున్నా. ఈ సిరీస్‌లో వెనుకంజలో నిలిచినా.. టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. ఈ గెలుపుతో టీమిండియాపై అంచనాలు పెరిగాయి.’అని వెంకటపతి రాజు చెప్పుకొచ్చారు.

# మెస్సీ భారత్ పర్యటనకు షెడ్యూల్ ఫిక్స్



ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ డిసెంబర్ 12న భారతదేశానికి రానున్నాడు. కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబై, న్యూఢిల్లీలలో మెస్సీ సందర్శన జరగనుంది. 2011లో కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో వెనిజులాతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన మెస్సీకి.. 14 ఏళ్ల తర్వాత ఇది రెండోసారి భారత్ లో పర్యటించడం. ప్రస్తుతం 38 ఏళ్ల మెస్సీ అమెరికాలోని మేజర్ లీగ్ సాకర్‌లో ఇంటర్ మయామీ జట్టు తరపున ఆడుతున్నాడు. కోల్‌కతాలో రెండు రోజులు ఉండనున్న మెస్సీ.. అక్కడ డిసెంబర్ 13న VIP రోడ్డులో 70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడు. అయితే.. ఇది ప్రపంచంలోనే మెస్సీ యొక్క అతి పెద్ద విగ్రహంగా నిలుస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఆ తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో GOAT కన్సర్ట్‌తో పాటు సౌరవ్ గంగూలీ, జాన్ అబ్రహం, లియాండర్ పేస్, బైచుంగ్ భూటియా వంటి ప్రముఖులతో కలిసి.. ఏడు మంది ఆటగాళ్లతో కూడిన సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ పాల్గొననున్నాడు. ఇక ఆ తర్వాత అర్జెంటీనా ఆటగాళ్లతో ఒక మాస్టర్ క్లాస్ కూడా జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కన్సర్ట్ లో పాల్గొని మెస్సీని సన్మానించనున్నారు. కోల్‌కతా తర్వాత అహ్మదాబాద్‌లో అదానీ ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న మెస్సీ.. దాని తర్వాత అక్కడి నుండి ముంబైకి వెళ్తాడు. అయితే అక్కడ మెస్సీ క్రికెట్ మ్యాచ్ ఆడడం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు. డిసెంబర్ 14న ముంబైలోని వాంఖడే స్టేడియంలో GOAT కన్సర్ట్, GOAT కప్ జరుగుతాయి. అక్కడే భారత ఫుట్‌బాల్ జట్టుతో సంభాషించి, మరో సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. చివరగా డిసెంబర్ 15న న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై.. ఆ తర్వాత అరుణ్ జైట్లీ స్టేడియంలో GOAT కన్సర్ట్ లో పాల్గొంటాడు. ప్రతి నగరంలో మెస్సీ పిల్లలతో మాస్టర్ క్లాస్ నిర్వహిస్తాడు. యువ ఫుట్‌బాల్ ఆటగాళ్లను ప్రోత్సహించడమే ఈ పర్యటన యొక్క ముఖ్య లక్ష్యం. మెస్సీ సోషల్ మీడియాలో అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.



## విశ్వంభరలో ఆషిక రంగనాథ్

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు-, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, రీసెంట్‌గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.



## సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

### హీరోయిన్ మృణాళ్ ఠాకూర్

ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్వూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ-మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ఇక ప్రజంట్ మృణాల్ వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు.

## పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా

### జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు

జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జావాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృధ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృధ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృధ్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృధ్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు. ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది. సహజత్వ లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ తో పాటు సహ జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో పృథ్వీరాజ్ కు అవార్డు దక్కలేదని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. స్వప్రయోజనాల ముందు ఎంతటి అద్భుతమైన నటన కనబరించిన ఇలానే ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.






## ఉస్తాద్‌లోపవన్ షెడ్యూల్ పూర్తి

### దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి

పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు- తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు- హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ - హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463